ఇద్దరు దొంగల అరెస్ట్

మెట్‌పల్లి, డిసెంబర్ 17: చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను మెట్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 25 గ్రాముల బంగారం, ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం మెట్‌పల్లి పట్టణంలోని వట్టివాగు వద్ద సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ చిరంజీవి తమ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో ఓ ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా కనిపించడంతో తనిఖీ చేయగా రూ.80 వేలు విలువైన 25 గ్రాముల బంగారం పట్టుబడింది. అదుపులోకి తీసుకొని విచారించగా గతంలో చేసిన దొంగతనాల విషయం వెల్లడించారు. ఈనెల 3న మెట్‌పల్లి పట్టణంలోని కళానగర్‌లో రాత్రి 9.30 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై వచ్చి వృద్ధురాలి మెడలో నుంచి పుస్తెలు, జగిత్యాల పట్టణంలో మరో దొంగతనం చేసినట్లు తేలింది. కాగా ఈ బంగారు గొలుసులను కరిగించి హైదరాబాద్‌లో విక్రయించి సొమ్ము చేసుకునేందుకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వాహన తనిఖీల్లో పట్టుబడ్డారు. ఇద్దరిని అరెస్ట్ చేసి, బంగారంతో పాటు ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరు పర్చినట్లు సీఐ పేర్కొన్నారు.

అరెస్ట్‌ను చూపుతున్న పోలీసులు

బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ కవిత పరామర్శ

బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న కవిత

కోరుట్ల, డిసెంబర్ 17: పట్టణానికి చెందిన ఆడెపు అశోక్ సతీమణి శోభ ఇటీవల మృతి చెందింది. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న అశోక్ కుటుంబ సభ్యులను నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శోభ మృతిపై సానుభూతి వ్యక్తం చేశారు. ఇక్కడ పట్టణానికి చెందిన వార్డు కౌన్సిలర్ ఆడెపు కమల మధు, తదితరులున్నారు.

ముక్కోటి వేడుకలకు రండి..

విప్ లక్ష్మణ్‌కుమార్‌కు ధర్మపురి ఈవో ఆహ్వానం

విప్‌కు ఆహ్వానపత్రాన్ని అందిస్తున్న ఆలయ ఈవో

ధర్మపురి, డిసెంబర్ 17: ఈ నెల 23న ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ధర్మపురి లక్ష్మీనర్సింహ స్వామివారి దేవస్థానంలో నిర్వహించే ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆదివారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్‌లోని అడ్లూరి నివాసంలో అందజేశారు. ఆహ్వాన పత్రికతో పాటు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాన్ని అందించారు.

ధర్మపురికి కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

పెగడపల్లి, డిసెంబర్ 17: మండల కేంద్రం నుంచి నియోజకవర్గ కేంద్రమైన ధర్మపురికి కాంగ్రెస్ నాయకులు ఆదివారం పాదయాత్రగా తరలివెళ్లారు. ధర్మపురి ఎమ్మెల్యేగా అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గెలుపొందడంతో పాటు, ప్రభుత్వ విప్‌గా నియమితులైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బుర్ర రాములుగౌడ్ ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర చేపట్టారు. మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు చేసి యాత్రను ప్రారంభించారు. ధర్మపురిలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయం వరకూ పాదయాత్ర చేపడుతామని పార్టీ అధ్యక్షుడు రాములుగౌడ్ వివరించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్, జేఏసీ చైర్మన్ కొల్లూరి చంద్రశేఖర్, నాయకులు కడారి తిరుపతి, చాట్ల ప్రశాంత్, కుంచె రాజేందర్, పురుషోత్తం, అనిల్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్, విష్ణు, అజయ్‌కుమార్, అంజయ్య, భీమయ్య, దీకొండ మహేందర్, వంశీధర్‌రావు, విష్ణు, సత్తయ్య, రాజేందర్ తదితరులున్నారు.

విద్యుత్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సమావేశం

జగిత్యాల, డిసెంబర్ 17: జిల్లా కేంద్రంలోని తెలంగాణ విద్యుత్ ఓసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో రీజినల్ అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ రెడ్డి అధ్యక్షతన అదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, కార్యదర్శి భానుప్రకాశ్, ట్రాన్స్‌కో కార్యదర్శి సోమయాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, రేట్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటిస్తూ విద్యుత్ ఉద్యోగులందరికీ ప్రమోషన్లు ఇవ్వాలని, మెరిట్ కమ్ సెక్యూరిటీని అమలు చేయాలన్నారు. హైకోర్టు సినీయారిటీ అమలు చేయాలని, అర్డర్స్ ఇచ్చినా కూడా మేనేజ్‌మెంట్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో అశోక్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రావు, రమణ, శ్రీహర్ష, అజీజ్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్ రావు, హరీశ్ పాల్గొన్నారు.

విహారయాత్రకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

కొడిమ్యాల, డిసెంబర్ 17: తిర్మలాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 6 నుంచి 10వ తరగతి వారు 38 మంది ఆదివారం విహార యాత్రకు వెళ్లారు. రామప్ప ఆలయం, లక్నవరం, వేయిస్తంభాల గుడి, సైన్స్ ల్యాబ్, జూపార్కును సందర్శించారు. ఈ సందర్భంగా కట్టడాలను పరిశీలించి చరిత్రను తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జ్యోత్స్నాదేవి, సీఆర్పీ సాయి, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, నాగరాజు, సృజనవేణి, స్వాతి తదితరులున్నారు.

ఘనంగా ధనుర్మాసోత్సవాలు ప్రారంభం

కోరుట్ల రూరల్, డిసెంబర్ 17: జోగన్‌పల్లి గ్రామశివారులో గుట్టపై గల శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకుడు కల్యాణాచార్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే సత్యం

కొడిమ్యాల, డిసెంబర్ 17: మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో చివరి రోజైన ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు చేసి విగ్రహాలను ప్రతిష్ఠించారు. స్వామివారి నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఆలయ ఆవరణలో అన్నదానం చేశారు. సాయంత్రం స్వామి వారి విగ్రహాలను మండలకేంద్రంలో ఊరేగింపు నిర్వహించి ఆలయంలో కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో పాటు మండల స్థాయి ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీస్యీలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని స్వామిరిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి నాగరాజు రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూ జా కార్యక్రమంలో వేదపండితులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1983-84లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆలయానికి రూ.11,111 విరాళాన్ని అందించారు. మండల కేంద్రానికి చెందిన మూమ్మాడి స్వామి రూ.50,116 విలువైన గల వెండి హారాన్ని స్వామివారికి అందజేశారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

జగిత్యాల, డిసెంబర్ 17: రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో జగిత్యాల అల్ఫోర్స్ కళాశాల విద్యార్థిని మదీహ నసీర్ బంగారు పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. నసీర్ జనవరి మొదటి వారంలో మధ్యప్రదేశ్ భోపాల్‌లో జరుగబోయే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు విద్యార్థినిని అభినందించారు. పోటీల్లో రాణించి పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

జగిత్యాల, డిసెంబర్ 17: జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల విద్యార్థులు వరికుప్పల శరణ్య, చింతల అశ్విని శాతవాహన యూనివర్సిటీ ఖోఖో జట్టుకు ఎంపికయ్యారు. ఈ నెల 29 నుంచి చెన్నైలో జరిగే జాతీయస్థాయి అంతర విశ్వవిద్యాలయ స్థాయి పోటిల్లో పాల్గొంటారని కళాశాల కరస్పాండంట్ శ్రీపాద నరేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను కళాశాల సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

చెస్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు..

జగిత్యాల, డిసెంబర్ 17: జిల్లా కేంద్రంలోని జ్యోతి హైస్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థి ఎం కార్తీక్ ఆదివారం కరీంనగర్‌లోని జీనియస్ చెస్ అకాడమీలో నిర్వహించిన అండర్-14 ఎస్జీఎఫ్ జోనల్ స్థాయి చెస్ టోర్నమెంట్‌లో గెలుపొందాడు. దీంతో 18న మంచిర్యాలలో జరిగే 67వ రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ చెస్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్ రావు విద్యార్థిని అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశిష్ట పెన్షనర్‌ను సన్మానిస్తున్న హరిలశోక్ కుమార్

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

జగిత్యాల, డిసెంబర్ 17: పెన్షనర్స్ సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నేతాజీ కళాశాల సమావేశ మందిరంలో 42వ జాతీయ పెన్షనర్ల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి, పెన్షనర్ల పితామహుడు నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 56మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, అధికార విశిష్ట పెన్షనర్లను విశిష్ట పెన్షనర్ అవార్డులతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహధ్యక్షుడు పీసీ హన్మంత్ రెడ్డి, రఘుపతి, ఉపాధ్యక్షులు వీ ప్రకాశ్ రావు, ఎండీ యాకుబ్, పీ అశోక్ రావు, మహిళా కార్యదర్శి బీ కరుణ, ఆర్గనైజింగ్ కార్యదర్శులు సత్యనారాయణ, బీ రాజేశ్వర్, దేవేందర్, మురళీధర్, నారాయణ, హన్మాండ్లు, గంగాధర్, జిల్లా, డివిజన్, మండలాల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్

జగిత్యాల టౌన్, డిసెంబర్ 17: తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన సమస్య అయిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అన్నారు. ఆదివారం జగిత్యాలకు వచ్చిన టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌కు జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు బోగ శశిధర్, కార్యదర్శి నాగేందర్‌రెడ్డి, టీఎన్జీవో నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, ఉద్యోగులకు రావాల్సిన డీఏలు, పీఆర్సీలు అమలు చేసి, పెండింగ్ బిల్లులు మంజూరు వంటి అనేక అంశాలను ప్రభుత్వంతో మాట్లాడి వీలైనంత తొందరగా సమస్యలన్నీ పరిష్కారం అయ్యేలా చూస్తానన్నారు. ఈ విషయంలో టీఎన్జీవో సంఘం ఉద్యోగులకు ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ట్రెస్సా జిల్లా అధ్యక్షుడు ఎండీ వకీల్, టీఎన్జీవో నాయకులు సాహద్‌బాబు, రాజేశం, సుగుణాకర్, మధుకర్, మహమూద్, శ్రీనివాస్‌స్వామి, సురేందర్‌నాయక్, సోహెల్, పూర్ణచందర్, రాజ్‌కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

కోరుట్లలో విద్యార్థులకు పరుగు పందెం పోటీలు

పోటీలను ప్రారంభిస్తున్న డీఎస్పీ రవీందర్‌రెడ్డి, క్రీడాకారులు

కోరుట్ల, డిసెంబర్ 17: పట్టణంలోని కేరళ హైస్కూల్‌లో రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పరుగు పందెం పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టు ఎంపిక పోటీలను ఆదివారం నిర్వహించారు. క్రీడా పోటీలను మెట్‌పల్లి డీఎస్పీ రవీందర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈమేరకు 16 సంవత్సరాలు లోపు బాలబాలికలకు రెండు కిలోమీటర్ల పరుగు పందెం, 18 సంవత్సరాలలోపు బాల బాలికలకు 6-4 కిలోమీటర్లు, 20 సంవత్సరాల లోపు బాల బాలికలకు 8-6 కిలోమీటర్ల పరుగు, పురుషులకు, మహిళలకు 10 కిలోమీటర్ల పరుగు పందెం నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులు ఈనెల 23న కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ముత్యంరెడ్డి, ఉపాధ్యక్షుడు అంజయ్య, కోశాధికారి కొమురయ్య, కేరళ హైస్కూల్ కరస్పాండెంట్ మహ్మద్ అబ్దుల్ బారీ, పీఈటీలు గంగాధర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, రవి, రాజు, శంకర్, వేణు, ఎఫ్‌టీడీ నిర్వాహకులు కోట ప్రవీణ్, సూర్య, రబ్బానీ, వంశీ, ఆల్‌రౌండర్ గంగాధర్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఎస్సారెస్పీ నీటి విడుదల

పెగడపల్లి, డిసెంబర్ 17: ఎస్సారెస్పీ ఆధారిత పంటలకు సోమవారం నుంచి నీటి విడుదల చేయనున్నారు. ప్రాజెక్టులో నీటి నిలువ తక్కువగా ఉన్నందున ప్రభుత్వం వారబందీ పద్ధతిలో నీటిని విడుదల చేయనుంది. రబీ పంటలకు సంబంధించి రైతులు వ్యవసాయ బావుల ద్వారా వరి నార్లు పోసుకోగా, కాల్వ నీటి విడుదల కాగానే పంట పొలాలకు నీళ్లు పెట్టి, వాటిని దున్ని వరి నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. సోమవారం ప్రభుత్వం నీటిని విడుదల చేయనుండగా నాలుగు రోజుల్లో చివరి ఆయకట్టు వరకూ నీరు చేరనుంది. ప్రాజెక్టులో నీటి నిల్వ తక్కువగా ఉన్నందున రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని ఎస్సారెస్పీ అధికారులు కోరుతున్నారు.

భూషణ్‌రావుపేటలో సీడ్స్ కంపెనీ ప్రారంభం

కథలాపూర్, డిసెంబర్ 17: భూషణ్‌రావుపేట గ్రామంలో ఆదివారం అయ్యప్ప సీడ్స్, లక్ష్మి జీబీఆర్ సీడ్స్‌ను నిర్వాహకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత పాల్గొని నిర్వాహకులు భూమా రెడ్డి, నర్సారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వొద్దినేని హరిచరణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.